# వర్షపు నీటితో ప్రజల ఇక్కట్లు...!

కాలనీని సందర్శించిన డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 22:**
బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని మంగళ కట్ట కాలనీలో వర్షపు నీరు చేరడంతో ప్రజలు బయటకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు బుధవారం కాలనీని డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి పరిశీలించారు.స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకుని నీళ్లు వెళ్లేందుకు సంబందిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. త్రాగునీరు పారిశుద్ధ్యం,వీధిలైట్లు లేకపోవడంతో పాములు బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పారిశుద్ధ్యం త్రాగునీరు విధిలైట్లు వేపిస్తామని ఆమె అన్నారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# సోమశిల గేట్లు ఎత్తివేత కారణంగా





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 22.**
బుచ్చి తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు. రూరల్ అధ్యక్షుడు బెజవాడ జగదీష్ ప్రజల. జాగ్రత్తలు తీసుకోవాలని. దమర మడుగు ఎస్టీ కాలనీ లో వున్న స్థానికులును కలిసి అప్రమత్తంగ. ఉండాలి అని తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు అన్నారు ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలి



**పలమనేరు,పెన్ పవర్, అక్టోబరు 22,**
సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులు సూచించారు. బుధవారం చిత్తూరు జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు సంయుక్తంగా పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని గురుకుల పాఠశాలను సందర్శించారు.ఈసందర్భంగా ఇందులో సీజనల్లో వ్యాధుల పట్ల పిల్లలకు అవగాహన కల్పించారు.వర్షాలు పడుతున్నందున కాచి చల్లార్చిన మంచి నీటిని మాత్రమే త్రాగాలని,వేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని, బయట విక్రయించు ఆహారాలను కచ్చితంగా తినకూడదని,అలాగే మాంసాహారానికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.కాగా విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరిస్థితిని ఈసందర్భంగా పరీక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి,సబ్ యూనిట్ అధికారి జయశంకర్,ఆరోగ్య కార్యకర్తలు అరుణ స్టాఫ్ నర్స్ సుజాత ఆశ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజల ప్రారంభం

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 22**
శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో కార్తీక మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా నిత్య బిల్వ, కుంకుమార్చన నిర్వహించారు. సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు నిత్య బిల్వార్చన, కుంకుమార్చన శాస్త్రోక్తంగా జరిపించారు. డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, అర్చకులు సంబంధం గురుకుల్, పురోహితులు అర్ధగిరి పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి







**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 22**
మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి సూచించారు.. కోవూరు శాసనసభ్యురాలు శ్రీ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు చైర్ పర్సన్ వైస్ చైర్మన్ , బుధవారం మున్సిపల్ అధికారులతో ,కలిసి గుడిపల్లి కాలువను పర్యవేక్షించడం జరిగింది.. కాలువలో ఉండే చెత్తను జెసిబి ద్వారా తొలగించమని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.. మలిదేవి కాలువ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్ శంకుస్థాపన నిర్మాణ పనులను కూడా పర్యవేక్షించడం జరిగింది.. అనంతరం మంగలి కట్ట జగనన్న కాలనీలో త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని అక్కడి ప్రజలు తెలియజేయగా, వారికి వాటర్ ట్యాంక్ ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు... తీవ్రమైన వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, శానిటేషన్ సిబ్బంది, వాటర్ సిబ్బంది, కరెంటు సిబ్బంది, అందరు కూడా అందుబాటులో ఉండాలని చైర్ పర్సన్ ఆదేశించారు.. వర్షాలు ఎక్కువగా కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, అందరు కూడా ఇంటి వద్దనే ఉండాలన్నారు.. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని చైర్ పర్సన్ తెలియజేశారు.. ఈ కార్యక్రమంల చైర్పర్సన్ తో పాటు, వైస్ చైర్మన్ ఎరుటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్ రహమత్ భాషా , ఏఈ పూజిత, వెంకటేష్, శానిటేషన్, కరెంట్, వాటర్ ,డిపార్ట్మెంట్ మేస్త్రిలు, పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్





**పలమనేరు,పెన్ పవర్,అక్టోబరు 22**
పలమనేరు పురపాలక సంఘ పరిధిలో బుధవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా మునిసిపల్ కమీషనర్ ఎన్.వి.రమణారెడ్డి వర్షాభావ ప్రభావిత ప్రాంతాలైన లోతట్టు, ముంపు ప్రాంతాలను తనిఖీ చేశారు.ఇందులో భాగంగా పెద్ద చెరువును తనిఖీ చేసి సంబంధిత ప్రాంత ప్రజలను ఉద్దేశించి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెంటనే వెళ్లాలని సూచించారు.ఏవిధమైన వరదలు,ప్రమాదాలు కలిగినచో వెంటనే పలమనేరు పురపాలక సంఘ టోల్ ఫ్రీ నెం.7337388215 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.అలాగే మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరూ కాచి వడబోసిన నీటిని త్రాగాలని,అంటువ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేసినారు.అలాగే పట్టణములోని ఎద్దులసంత వీధి నందున్న నీటిసరఫరా పంప్ హౌస్ ను సందర్శించి,నీటి సరఫరా మరియు క్లోరినేషన్ మరియు హెల్త్ డిపార్టుమెంటుతో కో-ఆర్డినేషన్ చేసుకొని పట్టణములో వర్షాకాల ప్రభావము వలన అంటువ్యాధులు ప్రభలకుండా నీరు నిల్వ ఉన్న కొబ్బరి చిప్పలు, టైర్లు,నీటి తోట్టెలు, డ్రమ్ములను ఎప్పటికప్పుడు శుభ్రము చేసుకోవాలని సంబందిత సెక్రెటరీలు మరియు సిబ్బందికి సూచనలు జారీచేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా




**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) అక్టోబర్ 22**
మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కావలి పురపాలక సంఘం కార్యాలయం ముందు ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవంబర్ మూడు సమ్మెలో భాగంగా దశలవారీగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పారిశుధ్య ఇంజనీరింగ్ డ్రైవర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని అన్నారు. పట్టణ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా అనుగుణంగా కార్మికులను నియమించకపోవడంతో అదనపు పని భారం కార్మికులపై పెరిగి కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని పురపాలక సంఘంలో కార్మికులకు బట్టలు, సబ్బులు, నూనెలు,రైన్ కోట్లు, కనీస సౌకర్యాలు కూడా అందించడం లేదని తెలిపారు. గత ప్రభుత్వం లో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు జరపడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. పర్మినెంట్, కార్మికులకు పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలను విడుదల చేయాలని మరణించిన కార్మికుల స్థానంలో తిరిగి కుటుంబ సభ్యులను ఔట్సోర్సింగ్ విధానంలో నియమించాలని మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతాల నుండి యాక్సిస్ బ్యాంకు లోకి మళ్ళించుకోవాలని ఒత్తిడి ఆపాలని డైలీ వేస్ కార్మికుల ఔట్సోర్సింగ్ లో తీసుకోవాలని డైలీ వేస్ కార్మికులకు జిల్లా కలెక్టర్ జీవో ప్రకారం వేతనాలు పెంచాలని కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నవంబర్ మూడో తేదీన సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి వై ఆదినారాయణ, టి వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లె అంకయ్య, సిపిఐ నాయకులు దమ్ము దుర్గాబాబు ,ఎం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను కారణంగా నేడు పాఠశాలలకు సెలవు

ఎంఈఓ. బండి గోవిందయ్య.

**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) అక్టోబర్ 22**
తుఫాను కారణంగా నెల్లూరు జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేడు అనగా (గురువారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గురువారం కావలి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు.




# శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో కుటుంబ సమేతంగా ఆర్కె రోజా



**శ్రీ కాళహస్తి ,పెన్ పవర్, అక్టోబర్ 22**
శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి మాజీ మంత్రి ఆర్కే రోజా కుటుంబ సమేతంగా బుధవారం వచ్చారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితుల ఆశీర్వచనంతో తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. ఏపీఆర్వో రవి, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

# ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి వేడుకలు





**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,22**
స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇన్సాఫ్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి షేక్ జమాలుల్లా పిలుపునిచ్చారు. బుధవారం ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో పట్టణ మైనారిటీలతో కలిసి అష్ఫాఖుల్లా ఖాన్ 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమాలుల్లా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అష్ఫాఖుల్లా ఖాన్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఆయన విప్లవోద్యమానికి ప్రాణం అర్పించిన మహావీరుడని, యువత ఆయన త్యాగస్ఫూర్తిని అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి, కాంగ్రెస్, ఏఐవైఎఫ్ నాయకులు గౌస్ బాషా,ఇబ్రహీం, హిదాయతుల్లా, జమాల్ అహ్మద్, తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పర్వతాల శ్రీనివాసులు, ఇలియాజ్, జీలానీ, సాధిక్ నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

